రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

శ్రీరామ్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సమస్యలు వివరిస్తున్న ఆశ వర్కర్లు, చిత్రంలో సూపరింటెండెంట్ నవనీత్ రాజ్ తదితరులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19: జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) లో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. మరో 20 బెడ్స్ ఏర్పాటు చేసి 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు.. దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రసూతి దవాఖానను అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి వెల్లడించారు. బుధవారం శ్రీరామ్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు. సోమవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ఆరోగ్య కేంద్రానికి ఆదరణ కరువు.. గైనకాలజిస్టు డాక్టర్ల కొరత.. భారీగా తగ్గిన ప్రసవాలు శీర్షికన వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ దవాఖానను సందర్శించి డాక్టర్ల కొరత.. సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దవాఖానలో ఉన్న సమస్యలను రోగులు కలెక్టర్‌కు వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అత్యధికంగా బస్తీలు ఉన్న బోరబండ, రహ్మత్ నగర్ డివిజన్ల తోపాటు యూసుఫ్‌గూడా, ఎర్రగడ్డ, వెంగళరావు నగర్ డివిజన్ లలోని పేద మహిళలకు ఉపయోగ పడేలా దవాఖానను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. దవాఖానలో శానిటేషన్ సిబ్బందికి గత 9 నెలలుగా జీతాలు రావడం లేదన్న విషయం, అంబులెన్స్‌కు మరమ్మతుల విషయాన్ని తన దృష్టికి తీసుకురాక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు చెల్లించకుండా తాత్సారం చేస్తున్న సంబంధిత ఏజెన్సీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దవాఖానలో డ్రైనేజీ సమస్యలపై సత్వరమే పరిష్కరించాలన్నారు. రాత్రి పూట దవాఖాన భవనంపై ఉంటున్న గంజాయి బ్యాచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

దవాఖానలో గైనకాలజిస్టు లేకపోవడం వల్ల డెలివరీ కేసులు నిలోఫర్ దవాఖానకు పంపిస్తున్నామని ఆశ వర్కర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, డీసీ హెచ్ రాజేంద్రనాథ్, సీ హెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవనీత్ రాజ్, వైద్యుల బృందం తో పాటు హెడ్ సిస్టర్ రోషన్ తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు రహ్మత్ నగర్ డివిజన్ ఎస్ఎఆర్ హిల్స్‌లోని క్వారీ ల్యాండ్ , ప్లే గ్రౌండ్ , ప్రారంభానికి సిద్ధంగా ఉన్న దళిత స్టడీ సెంటర్, వాటర్ రిజర్వాయర్‌ను కలెక్టర్ పరిశీలించారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

హిమాయత్ నగర్‌లోని రాజ బహదూర్ గౌర్ హాల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రాములు

హిమాయత్ నగర్, ఫిబ్రవరి19: చట్ట సభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్ నగర్ రాజ బహదూర్ గౌర్ హాల్‌లో సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అయిన వెంటనే అసెంబ్లీలో బీసీ రేజర్వేషన్ల బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి సభలో బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలన్నారు.ఈ సమావేశంలో సమితి నేతలు తాటి వెంకటేశ్వర రావు,రాజ మౌళి,శ్రవణ్ కుమార్, బొడ్డుపల్లి కృష్ణ, అశోక్, దశరథ్, కుమార్, కుమార స్వామి, విజయుడు పాల్గొన్నారు.

కులగణన లీసర్వేకు ఆన్‌లైన్‌లో అవకాశం

యూసుఫ్‌గూడా సర్కిల్‌లో ఇప్పటి వరకు 70కి పైగా దరఖాస్తులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19: సమగ్ర కుటుంబ సర్వేకు ఆన్‌లైన్‌లో వివరాల నమోదు చేసుకోవాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా కోరారు. యూసుఫ్‌గూడా సర్కిల్ లో 59,900 పైచిలుకు గృహాల్లో సమగ్ర సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. కొన్ని గృహాలకు తాళాలు వేసి వుండడం.. మరికొంత మంది సరైన అవగాహన లేకపోవడంతో సర్వేలో పాల్గొనలేదని తెలిపారు. కాగా ఈనెల 16 నుంచి 28 వరకు కుటుంబ వివరాల నమోదుకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూసుఫ్‌గూడా సర్కిల్‌లో ఇప్పటి వరకు 70 కు పైగా దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో https:// seeep survey. cgg. gov వెబ్ సైట్ ద్వారా కానీ.. 040-211 11 111 టోల్ ఫ్రీ నెంబర్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

ఇంటి పన్నులు తగ్గించండి

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేత

బండ్లగూడ, ఫిబ్రవరి 19, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులను తగ్గించాలని స్థానికులు హరీశ్‌గౌడ్ బుధవారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులు అధికంగా ఉన్నాయన్నారు. పేదవారు ఇంటి పన్ను చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇంటి పన్ను తగ్గించేందుకు అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు.

23న విద్యారణ్య ఆవాస విద్యాలయానికి గవర్నర్ రాక

బండ్లగూడ, ఫిబ్రవరి 19: బండ్లగుడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, శ్రీ శారదా ధామం వార్షికోత్సవానికి ఈనెల 23న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా పాల్గొనున్నట్లు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం,శ్రీ శారదా ధామం కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, ఆవాస విద్యాలయం అధ్యక్షులు గొకరి అర్జున్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .

ఛత్రపతి శివాజీ చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ కుట్ర

హిమాయత్ నగర్ ఎస్ఎన్‌రెడ్డి భవన్ వద్ద శివాజీ కటౌట్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

హిమాయత్ నగర్,ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ పోరాటంను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టీ నరసింహ, వీఎస్.బోస్, నగర కార్యదర్శి ఎస్. ఛాయాదేవి పిలుపు నిచ్చారు. ఛత్రపతి శివాజీ సందర్భంగా బుధవారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్ వద్ద శివాజీ కటౌట్ కు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ తన పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సమాజ హితం కోసం పని చేశారని శివాజీ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. శివాజీ చరిత్రను వక్రీకరించేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలు పన్నుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, సీపీఐ నగర సహాయ కార్యదర్శి బి. స్టాలిన్, నేతలు ఎన్.శ్రీకాంత్, శ్రీనివాస్,ఎండీ ఒమర్ ఖాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాలమాకులో బీఆర్ఎస్ నూతన కమిటీ ఎన్నిక

పాలమాకుల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్‌కు నిమాయక పత్రాన్ని అందజేస్తున్న మోహన్‌రావు తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : మండలంలోని పాలమాకుల గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు తెలిపారు. బుధవారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో పాటు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కోడావత్ లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా మనోహర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మల్లేష్, కోశాధికారిగా రంజిత్‌తో పాటు పూర్తి సాయి కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్కుంట సతీష్, ప్రధాన కార్యదర్శి గౌస్‌పాషా, రమేష్‌గౌడ్, రాజునాయక్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్,కొన్నమొల్ల శ్రీనివాస్, గుంటి చరణ్,బిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్‌లో రోడ్ల అభివృద్ధికి చర్యలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19: రహ్మత్‌నగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డివిజన్‌లో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కొత్త రోడ్ల ప్రతిపాదనలను బుధవారం సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, 19వ సర్కిల్ ఈఈ రాజ్ కుమార్, ఏ ఈ భరత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల కోసం

సంక్షేమ చట్టం చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న వీఎస్. బోస్

హిమాయత్ నగర్ , ఫిబ్రవరి19: రాష్ట్రంలోని హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని ఏఐటీయూసీ సీనియర్ నేత వీఎస్.బోస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని హమాలీ కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. ఇటీవల కార్మికులు చేసిన సమ్మె తో ప్రభుత్వం దిగొచ్చి హమాలీ రేట్లను పెంచుతూ జీఓ జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న 44 కార్మిక చట్టాలను సవరించి 4 లేబర్ కోడ్ లను కేంద్రం తీసుకొచ్చిందని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునిశ్వర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు వై.ఓమయ్య, నేతలు ఎండీ. ఇమ్రాన్,గోర నర్సింహ, బాలరాజ్ , దేవేందర్, రమణయ్య, అప్రోజ్, సత్యనారాయణ, రమేష్,వెంకన్న, జకరయ్య పాల్గొన్నారు.

26న మహా శివరాత్రి జాగరణ మహోత్సవాలు

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి తదితరులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 19 : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న కూకట్‌పల్లిలోని కైత్లాపూర్ మైదానంలో జాగరణ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్వయంభూ సాలగ్రామ శ్వేతార్క గణపతి సహిత శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయంత్రం 4.30గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6గంటల వరకు జరిగే ఈ క్రతువుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఈ సమావేశంలో డాక్టర్ జి. వెంకటేశ్వర రాజు, ఎం. పవన్ కుమార్ శర్మ, ఎస్కేఆర్ స్వామి, వీవీ బ్రహ్మాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీఐటీయూ కృషి

ఏఐటీయూసీ నుంచి సీఐటీయూలోకి చేరిన కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 19: పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో సీఐటీయూ ముందుండి పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. బుధవారం కాటేదాన్‌లోని సీఐటీయూ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాటేదాన్ ఇండస్ట్రీయల్ ప్రాంతానికి చెందిన కార్మికులు ఏఐటీయూసీ నుంచి సీఐటీయూలో చేరారు. యూనియన్‌లో చేరిన వారికి చంద్ర మోహన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం చంద్రమోహన్ మాట్లాడుతూ కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయని ఈ పరిశ్రమలో రోజు వారి రోడ్లు, డ్రైనేజీ ఇతర శానిటేషన్ పనులు చేసేందుకు తగినంత మంది కార్మికులు లేరన్నారు. ఇంత పెద్ద పరిశ్రమల ఏరియా క్లస్టర్‌కు కేవలం 12 మందిని మాత్రమే కేటాయించి ఆ పని మొత్తాన్ని ఈ కార్మికులతో చేయించడం దుర్మార్గమన్నారు. అలాగే కార్మికులకు దుస్తులు, షూ, చెప్పులు, గ్లౌజులు, ఈఎస్ఐ, పీఎఫ్, ఐడెంటి కార్డులు లేవన్నారు. ఈ కార్మికులను ఐలా ఇండస్ట్రీస్ ఏరియా రెగ్యూలర్ కార్మికులుగా గుర్తించి ఇతర పరిశ్రమలో కార్మికులకు ఇస్తున్నట్లుగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జాజాల రుద్రకుమార్, కార్మికులు ఉమా, బాబు, అశోక్, రామచందర్, పి.లక్ష్మి, పుష్పమ్మ, యాద మ్మ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్యపార్కు అభివృద్ధికి కృషి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 : బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యపార్కును దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ సహకారంతో గత రెండు నెలల కాలంలోనే పార్కులో స్ట్రీట్ లైట్ల మరమ్మత్తులు, టాయిలెట్ల మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్, దోమలనివారణ , తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. బుధవారం సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఆరోగ్య శిబిరాలను నిర్వహించడంతో పాటు యోగా, తదితర కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం. దశరథ్, ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు వి. నాగభూషణం, వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

పార్కింగ్‌లో గొడవ

వ్యక్తిపై పలువురు దాడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19: పార్కింగ్ విషయంలో జరిగిన గొడవలో ఇంటి యజమానిపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి కొట్టారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డు నంబ ర్ 11లోని సర్వీ హోటల్ పక్కనే నివా సం ఉండే పి. ఖలీల్ భాషా ఈనెల 17న ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు తమ వాహనాలను పార్కు చేశారు. వెంటనే వాటిని తీసివేయాలని ఖలీల్ బాషా కోరగా, వారు ఇంట్లోకి ప్రవేశించి తీవ్రంగా దాడి చేసి కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19 : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఫిలిమ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం... ఫిలిమ్‌నగర్‌లోని ద్వారకానగర్‌లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఓ వ్యక్తి చేతిలో సంచితో తారసపడ్డాడు. అతడిని ఆరా తీసేందుకు యత్నించగా, సరైన సమాధానం చెప్పలేదు. అతడి వెంట ఉన్న సంచిని పరిశీలించగా, అందులో అక్రమంగా పలు మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని సీజ్ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు షేక్‌పేట్ హకీంపేటకు చెందిన బానావత్ హన్మంతు (20), ఆటో డ్రైవర్ పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుస్తులు, పండ్లు పంపిణీ

సేవ చేయడంలో ఆనందం ఉంటుందని కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ సారథి నగర్ సొసైటీ లోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్ లోని అనాథ పిల్లలకు దుస్తులు, ఆట వస్తువులు, పండ్లను అందజేశారు. కార్యక్రమంలో ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు, సంఘ సేవకులు మాచర్ల పీటర్ పాల్, వినోద్ కుమార్, నాగరాజు, భరత్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.
– వెంగళరావునగర్

యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

బృందావన్ కాలనీలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లిలోని ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద ..బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి/మణికొండ, ఫిబ్రవరి 19: చత్రపతి శివాజీ తన ధీరత్వం, నియంతృత్వాన్ని ఎదిరించి, సామాజిక రాజ్య స్థాపనతో సబ్బండ వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించిన మహారాజ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తా ,, బృందావన్ కాలనీలో ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆయన సేవలను కొనియాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేశ్, లక్ష్మారెడ్డి, ఖలీల్, రామకృష్ణారెడ్డి, శేఖర్, జగదీష్, అనిల్, సిద్దం జగదీశ్, శ్రీనివాస్, రాజు, నాగరాజ్, కే. ఎస్. రెడ్డి, మదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నార్సింగ్ మున్సిపాలిటీ ఖానాపూర్ పరిధిలో..

మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్యం నిర్మించిన భారత మత వీరపుత్రుడు అని ఇతిహాస సంకలన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి హిందూ శేఖర్ జి అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నార్సింగ్ మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామ ప్రధాన చౌరస్తాలోని శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హిందూ శేఖర్ మాట్లాడుతూ పౌరుషానికి ప్రేరణ, సాహసానికి స్ఫూర్తిగా నిలిచి బ్రిటిష్ పాలకులను గడగడలాడించి, కోట్లాది భారతీయులకు పోరాట తత్వానికి, ధైర్యానికి నిదర్శనం శివాజీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ చైర్మన్ మల్లేష్ నార్సింగి సింగిల్ విండో చైర్మన్ తోలుకట్ట కృష్ణ, మాజీ కౌన్సిలర్ లు అమరేందర్ రెడ్డి, ఆదిత్య రెడ్డి బీజేపీ రంగారెడ్డి జిల్లా బీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, విద్యా వికాస్ పాఠశాల చైర్మన్ తలారి రాములు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు రవి యాదవ్ పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో..

మైలార్‌దేవ్‌పల్లి: ధైర్యానికి, దేశభక్తికి ధీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బృందావన్ కాలనీలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ శౌర్యం పరాక్రమం ధర్మపాలనకు చిహ్నం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేష్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రఘుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ చౌరస్తాలో ..

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సులిగే వెంకటేష్, విజయ్‌కుమార్, జయానంద్‌రెడ్డి, కిరణ్ చారి, జగన్, శేఖర్, అక్షయ్, వనం సురేందర్ పాల్గొన్నారు.

శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఖైరతాబాద్: చత్రపతి శివాజీ మహారాజ్ జయంని శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ మార్కెట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, అసోసియేషన్ ప్రతినిధులు భవానీ కృష్ణ యాదవ్, మధుకర్ యాదవ్, మహేందర్ బాబు, జి. కృష్ణ యాదవ్, దయాకర్ యాదవ్, అరవింద్, మహేశ్ యాదవ్, శివ, విశాల్ బాబు, శ్రవణ్, నర్సింగ్ దితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో..

శంషాబాద్ రూరల్: ఛత్రపతి శివాజీ జయంతిని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్టు కాలనీలో కోలన్ ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎరగడ్డ, బోరబండ డివిజన్లలో..

ఎర్రగడ్డ: ఛత్రపతి శివాజీ జయంతిని ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబా నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చైర్మన్ ఏడీ మధు, అధ్యక్షుడు ఎం.రాము, మహేందర్, దేవేందర్, శ్రీనివాస్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

బండ్లగూడ: ఛత్రపతి శివాజీ జయంతిని రాజేంద్రనగర్, బండ్లగూడలో ఘనంగా నిర్వహించారు. హైదర్‌షా కోట్ గ్రామంలో వీర శివాజీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు,రాజిరెడ్డి బండ్లగూడ కార్పొరేషన్ యూత్ ప్రెసిడెంట్ ప్రమోద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు